ఆషాఢంలో సంబంధాల అన్వేషణ.. శ్రావణంలో కల్యాణం!

విశ్వబ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (18 జులై 2026, శనివారం), రేపు (19 జులై 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9247528829** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

NOTE: ఈ ఆషాఢంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో
- ✦ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)
- ✦ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

ప్రతిభ చాటిన విద్యార్థులతో తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ తిరుమలరావు, తదితరులు

'నీట్' ఫలితాల్లో మెరిసిన 'తిరుమల' సంస్థల విద్యార్థులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యా సంస్థల ఛైర్మన్ తిరుమలరావు తెలిపారు. వివిధ కేటగిరీల్లో పల్లికొండ దర్శ్ తేజ ఆలిండియా 19, తూర్పాటి సాయి రిషి 68, పలివెల ప్రణవ్ సాయి గణేష్142 , భూదేటి ఉమా దుర్గాప్రసాద్ 170, మూలపర్తి సంతేష్ 203, బోనం దార్షిక్ పద్మ కార్తికేయ 272, నరుకుల సుజిత 276, యడవల్లి కుమార సాయి శ్రీవాత్స 337, తూరోతు యశ్వంత్‌రెడ్డి 344, కురిమెళ్ల విష్ణే మిహిర్ 501, బూరుగుపల్లి శ్రీసాయి భవ్య 571, రారంపూడి రోహన్ 644, రామేశ్వరం లోహిత్ రామ్ సాయి ఉమేష్ 784 , పంగి ఆనంద్‌కుమార్ 896 , శ్యామల జయ వ్యహృతి 942, కొమ్మిశెట్టి చందన లహరి 945, వంగపండు ఉదయ రిషిత 981 ర్యాంకులు చొప్పున సాధించారన్నారు. 215 మందికిపైగా ఎంబీబీఎస్ సీట్లు పొందినట్లు వివరించారు. వెయ్యిలోపు 17, 5 వేల లోపు 54, పది వేలలోపు 96, 20 వేల లోపు 165 మంది ర్యాంకులు సాధించారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలతో కలిసి అభినందించారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించి.. అవార్డు కొట్టారు

✦ నేడు సీఎం చేతులమీదుగా పురస్కారం అందుకోనున్న కమిషనర్

నిడదవోలులో వీధులను శుభ్రం చేస్తున్న మంత్రి దుర్గేష్, కమిషనర్ కృష్ణవేణి తదితరులు (పాత చిత్రం)

నిడదవోలు, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిడదవోలు పురపాలక సంఘ అధికారులు చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ పనులకు పురస్కారం దక్కింది. పరిసరాల శుభ్రతపై జూన్ నెలలో చేపట్టిన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంలో అధికారులు కృతకృత్యులయ్యారు. దీంతో రాష్ట్రంలో 50 వేల లోపు జనాభా గల మూడు పురపాలక సంఘాలకు ప్రభుత్వం అవార్డులు ప్రకటించగా.. వాటిలో నిడదవోలు ఒకటిగా నిలిచింది. గుడివాడలో శుక్రవారం జరిగే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చేతులమీదుగా కమిషనర్ తోట కృష్ణవేణి, సిబ్బంది అవార్డును అందుకోనున్నారు. నెల రోజులుపాటు పట్టణంలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడంతోపాటు ప్రజలను భాగస్వాములను చేసి స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన పురపాలక సంఘంగా తీర్చిదిద్దడానికి వారికి అవగాహన కల్పించారు. వార్డుల్లో ఇంటింటికి చెత్త సేకరణలో భాగంగా తడి, పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం వంటి పనులు చేపట్టారు. అధికారులతోపాటు మంత్రి కందుల దుర్గేష్ కూడా ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకుని దిశానిర్దేశం చేశారు.

అలరించిన కళాకారుల ప్రదర్శన

జగతికి మార్గదర్శనం చేస్తున్న శ్రీకృష్ణ భగవానుడు భక్తుల చెంతకే వచ్చి దర్శనమివ్వడమే జగన్నాథ రథయాత్ర ప్రత్యేకతని రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరం అధ్యక్షులు సత్యగోపీనాథ్‌దాస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం నగరంలో జగన్నాథ రథయాత్ర కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. కళాకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. – న్యూస్‌టుడే, ఏఎఏరోడ్డు

నీరివ్వాలనే తపనతో కాలువల బాట

కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఈనాడు, రాజమహేంద్రవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శివారు ఆయకట్టుకూ నీరివ్వాలనే తపనతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కాలువల బాటపడుతున్నారని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శుక్రవారం కోనసీమ జిల్లాలో మంత్రి నిమ్మలతో కలిసి కొంత మేర కాలువల పరిశీలనలో పాల్గొన్న ఆయన.. లొల్ల లాకుల వద్ద మీడియాతో మాట్లాడారు. గత అయిదేళ్ల గొడ్డలిపార్టీ పాలనలో పనిచేసిన ఇద్దరు జలవనరులశాఖ మంత్రుల్లో ఒకరు సెంటు, అరసెంటు, పర్సంటేజీల గురించి మాట్లాడితే.. మరొకరు తాను తిట్టిన దూషణల వీడియోలు జగన్‌కు చూపించి మెప్పు పొందే ప్రయత్నం చేశారన్నారు. అప్పగించిన శాఖపై కనీస అవగాహన పెంచుకునే ప్రయత్నం చేయకుండా రైతులను వారు తీవ్ర నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. వారిద్దరు మంత్రి రామానాయుడుతో 10 నిమిషాలు చర్చకు వస్తే మళ్లీ ముఖం చూపించలేరని విమర్శించారు.

శ్రామికులకు మలివయసులో ఆర్థిక భరోసా

✦ 60 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.3 వేల పింఛను

న్యూస్‌టుడే, చాగల్లు

అసంఘటిత రంగ కార్మికుల సాంఘిక భద్రత చట్టం-2008 అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం వారికి వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు పీఎం శ్రమ యోగి మాన్‌ధన్, పీఎం జాతీయ పింఛను పథకాలను ప్రవేశపెట్టింది. వీటిని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ నిర్వహిస్తుండగా, ఎల్‌ఐసీ పింఛను ఫండ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది. కార్మికులు వయసు ఆధారంగా ప్రతి నెలా కొంత సొమ్ము జమ చేస్తే.. 60 ఏళ్లు వచ్చిన నాటి నుంచి నెలకు రూ.3 వేలు చొప్పున పింఛను అందుతుంది.

ప్రతి నెలా ఎంత చెల్లించాలంటే..

వయసు	చెల్లించాల్సింది సుమారుగా (రూ.ల్లో)
18	55
25	80
30	105
35	150
40	200

అర్హులు ఎవరంటే..

18 ఏళ్లు నిండిన వారి నుంచి 40 ఏళ్ల వయసు కలిగిన అసంఘటిత రంగ కార్మికులతో పాటు చిరు వ్యాపారులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, మత్స్యకారులు, సెంట్రింగ్ రాడ్ బెండింగ్, ప్లంబింగ్, పారిశుద్ధ్య కార్మికులు, వెల్డింగ్ పనులు చేసేవారు, ఎలక్ట్రీషియన్లు, చేనేత, కుమ్మరి, రజకులు, స్వర్ణకారులు, చర్మకారులు, క్షౌరవృత్తి, తోపుడు బండ్లపై వ్యాపారం చేసేవారు, ఇళ్ల వద్ద వస్తువులు తయారు చేసేవారు, దర్జీలు, గీత కార్మికులు, ఇళ్లు-దుకాణాల్లో పనిచేసేవారు, స్వీపర్లు, హమాలీలు తదితరులు.

జిల్లాలో 7.42 లక్షల మంది..

జిల్లాలో అసంఘటిత రంగ కార్మికులు సుమారు 7.42లక్షల మంది కాగా వీరిలో ఈ-శ్రమ్ కార్డులు ఉన్నవారు సుమారు 4.61 లక్షల మంది. వీరిలో 40 ఏళ్ల లోపు వారు ఈపథకాలతో పింఛను కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

పనులకు హాజరైన కూలీలు

దరఖాస్తు ఇలా..

కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా లేదా ఆన్‌లైన్ మాన్‌ధన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సెల్ఫ్ ఎన్‌రోల్‌మెంట్ ఎంచుకుని, చరవాణి సంఖ్య ఓటీపీతో లాగిన్ అవ్వాలి. పేరు, ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా నంబరు, నామినీ వివరాలను నమోదు చేయాలి. దరఖాస్తుదారుని బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు పథకంలో జమయ్యేలా ఆటో డెబిట్ మాండేట్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని సంతకం చేసి దానిని స్కాన్‌చేసి, అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు సమీప కార్మిక శాఖ కార్యాలయాలను సంప్రదించవచ్చు.

సద్వినియోగం చేసుకోవాలి

అసంఘటిత రంగ కార్మికులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. 60 ఏళ్లు దాటిన వారికి ప్రతి నెలా రూ.3వేలు పింఛను వస్తుంది. పింఛను పొందుతున్న సమయంలో లబ్ధిదారుడు మరణిస్తే నామినీకి ప్రతి నెలా 50 శాతం అందజేస్తారు.

-ఎన్.బుల్లిరాణి, జిల్లా ఉప కార్మిక కమిషనర్

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

అనపర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జిగా మనోజ్‌రెడ్డి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జిగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్‌రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు. 2012 నుంచి 2024 వరకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పనిచేశారు. 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన 2019లో ఓటమి చెందారు. 2024 ఎన్నికల్లో భాజపాలో కూటమి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. తండ్రి భాజపాలో చేరినప్పటి నుంచి మనోజ్‌రెడ్డి పార్టీ బాధ్యతలు స్వీకరించి నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ✦ నల్లమిల్లి మనోజ్‌రెడ్డి తాత దివంగత మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత రామకృష్ణారెడ్డి పార్టీ ఇన్‌ఛార్జిగా, ఎమ్మెల్యేగా ఉన్నారు. మనోజ్‌రెడ్డికి తాజాగా నియోజకవర్గం బాధ్యతలు అప్పగించారు.

20న 'ఫైనింగ్ స్టార్స్'కు అవార్డులు

శ్యామలాసెంటర్: జిల్లాలో ఫైనింగ్ స్టార్స్ అవార్డులకు 142 మందిని ఎంపిక చేసినట్లు డీఈవో వాసుదేవరావు తెలిపారు. జాంపేట పోలీసు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన 142 మందిని ఎంపిక చేయగా వీరికి ఈ నెల 20న రాజమహేంద్రవరం జాంపేట సెంటర్లోని పోలీసు కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అవార్డులు అందిస్తామన్నారు. డీఈవో కార్యాలయ ఏడీ వెంకట్రాజు, జిల్లా సమగ్ర శిక్ష ఏఎంవో లక్ష్మణకుమార్, సీఎంవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఇండియన్ కౌన్సిల్‌ఆఫ్ ఆస్ట్రాలజికల్ సైన్సెస్ ICAS వారి జ్యోతిష్య, వాస్తు కోర్సులకు ప్రవేశ ఆహ్వానము ★ అమలాపురం, రాజమండ్రి, కాకినాడ సెంటర్లలో 1) గీతా విద్యాలయం, అమలాపురం, 9492813554, 2) చైతన్యనగర్, హుకుమ్‌పేట్, రాజమండ్రి, 99894 54773, J.శ్రీనివాస్, 99666 66659.

REAL ESTATE

GENERAL

మా సైటు అపార్ట్‌మెంటు డెవలెప్‌మెంట్‌కు ఇవ్వబడును. కాకినాడ దగ్గర గొల్లపాలెం మార్కెట్ సెంటర్ 20 సెంట్లు స్థలం కలదు. సంప్ర॥ Cell: 98495 82043.

JOBS

Wanted Hindi Pandit for Higher Classes and Front Office Assistant. Working in Kakinada. Contact Cell: 98858 72666.

RJYలో FMCG ఉత్పత్తుల డిస్ట్రిబ్యూషన్ కొరకు సేల్స్ మేన్ కావలెను. సంప్రదించవలసిన టైం: 9 am to 6 pm. Contact Cell: 9550732122.

రాజమండ్రి హాస్పిటల్‌లో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, నర్సులు, ఫార్మాసిస్ట్స్, ఆయాలు, ఆఫీస్‌బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 89859 52510.

భారతదేశంలో నమ్మకమైన TATA గ్రూప్‌లో వర్క్ చేయడానికి టీం మెంబర్స్ & లీడర్స్ కావలెను. అర్హత: 10th ఆపైన ఫుల్/పార్ట్ టైం. రామకృష్ణ ✆ 86886 18813

సివిల్ ఇంజినీర్స్, ఫ్యాబ్రికేషన్, ఎరక్షన్ సూపర్‌వైజర్, రైల్వే ప్రాజెక్ట్స్‌లో 5 సం॥ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: Cell: 93900 40925, Whats App or E-mail: koneruconstructions-pvtltd@gmail.com.

శుభవంగల ఫిట్టర్స్, వెల్డర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రాజానగరం, రాజమండ్రి, Contact Cell: 79976 16667, 92466 51059.

వైజాగ్‌లో లేడీస్ హాస్టల్ నందు వంటపని చేయుటకు వంట పనివారు, వార్డెన్స్, బాయ్స్/ గర్ల్స్ మరియు బాత్రూమ్ క్లీనర్స్ కావలెను. Contact Cell: 89779 68100.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-95 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకులు అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ద్వాక్రా మహిళల సొమ్ము స్వాహా : పరారీలో ఆర్పీ

✦ ఒక సంఘం పరిధిలోనే రూ. 3.50 లక్షలు కాజేసినట్లు గుర్తింపు

నిడదవోలు: నిడదవోలు ఏకలవ్య కాలనీకి చెందిన పలు డ్వాక్రా సంఘాల సభ్యుల సొమ్ము స్వాహా చేసి ఒక ఆర్పీ కుటుంబంతో సహా పరారయ్యారు. ఆమె పరిధిలో 30 వరకు సంఘాలు ఉన్నాయి. ఒక్కొక్క సంఘంలో సుమారు 10 మంది వరకు సభ్యులున్నారు. వారంతా తీసుకున్న రుణాలకు సంబంధించి నెలవారీ వాయిదాలు చెల్లించేందుకు బ్యాంకులకు వెళ్లలేక కట్టేయమని ఆర్పీకి ఇచ్చేవారు. ఆమె ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో జమ చేయకుండా స్వాహా చేశారు. తర్వాత ఆమె కనిపించక పోవడంతో అనుమానం వచ్చిన కొన్ని గ్రూపుల సభ్యులు లబోదిబోమంటూ శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే ఈ విషయం కమిషనర్ తోట కృష్ణవేణి దృష్టికి రావడంతో ఒక సంఘ రిజిస్టర్లను పరిశీలించగా రూ.3.50 లక్షల వరకు కాజేసినట్లు గుర్తించారు. మిగిలిన 29 సంఘాల రిజిస్టర్లను పరిశీలించి ఎంత మేర స్వాహా జరిగిందనేది గుర్తించి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. గతంలోనూ పట్టణంలోని రాయిపేట, మండలంలోని సింగవరం, కాటకోటేశ్వరం గ్రామాల్లోనూ ఇదే తరహా స్వాహాలు జరిగాయి. రుణ వాయిదాలను ఆయా సంఘాల సభ్యులే బ్యాంకుల్లో చెల్లిస్తే ఇటువంటి మోసాలకు ఆస్కారం ఉండదని కమిషనర్ కృష్ణవేణి సూచించారు.

డిమాండ్ల సాధనకు 29న నిరసన

డీఎంహెచ్‌వో పద్మకు వినతిపత్రాన్ని అందిస్తున్న యూనియన్ సభ్యులు

కడియం: తూర్పుగోదావరి జిల్లాలో సిబ్బంది డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ ఈనెల 29న నిరసన నిర్వహించనున్నట్లు ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి జిల్లా ఛైర్మన్ పి.రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారి డాక్టర్ పద్మకు శుక్రవారం కొవ్వూరులో వినతిపత్రాన్ని ఇచ్చామన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉద్యోగుల ఎస్ఆర్‌ల్లో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం, ఖాళీలను భర్తీచేసి పని భారాన్ని తగ్గించడం, డిప్యుటేషన్లు రద్దు, పెండింగ్ బిల్లుల విడుదల, ఈసీజీ టెక్నీషియన్ల పోస్టుల మంజూరు తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎ.పద్మ, కోనసీమ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి పి.వి.సుబ్బారావు, చెరియన్, ఎన్.సత్యనారాయణ, కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	15,000
పాతకాయ: గండేరా	24,000
గటగట	22,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	21,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-15,500
కొత్త (పచ్చి) కాయ	15,000-16,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	150-00
రిటైల్ లైవ్	177-00
డ్రెస్డ్	274-00
స్కిన్‌లెస్	310-00

కోడిగుడ్ల లోడు వ్యాను బోల్తా

రోడ్డుపై తిరగబడిన వాహనం

గుడ్లు ఎత్తి శుభ్రం చేస్తున్న స్థానిక యువకులు

రాజానగరం: కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న ఓ వ్యాను బోల్తా పడింది. వివరాల్లోకి వెళ్తే.. అనపర్తిలోని ఓ కేంద్రం నుంచి అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్లు సరఫరా చేస్తారు. శుక్రవారం లోడుతో వాహనం అక్కడి నుంచి రాజమహేంద్రవరానికి బయలుదేరింది. లాలాచెరువు హౌసింగ్‌బోర్డుకాలనీ ఎదురుగా జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ అడబాల విష్ణుకు స్వల్పగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో వాహనంలో ఉన్న సుమారు 26 వేల కోడిగుడ్లు నేలపాలయ్యాయి. వీటి విలువ రూ.1.76 లక్షలు ఉంటుందని అంచనా. బాగున్న కోడిగుడ్లను తీసుకునేందుకు అటుగా వెళ్లేవారు, చుట్టుపక్కల జనాలు ఎగబడ్డారు. ట్రేలతో తీసుకెళ్లారు. దీంతో కొంతమేర ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. బొమ్మూరు పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పడిపోయిన వాటిని శుభ్రం చేయించారు. వాహనాన్ని తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

వరినారు తీస్తుండగా కాటేసిన పాము

శ్రీనివాసరావు (పాతచిత్రం)

అసుపత్రికి తరలిస్తుండగా వ్యక్తి మృతి

ఉండ్రాజవరం: పొలంలో వరి నారు తీస్తుండగా పాము కాటేయడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు, బంధువుల వివరాల ప్రకారం.. మండలంలోని కాల్దరికి చెందిన మల్లపు శ్రీనివాసరావు(45) వ్యవసాయ పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శుక్రవారం పొలంలో వరి నారు తీస్తుండగా రక్త పింజరి పాము కాటు వేసింది. అక్కడి వారు గమనించి ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి పెద్ద మృతితో తమకు దిక్కెవరంటూ వారు కన్నీరుమున్నీరవుతున్నారు.

ట్రాక్టర్ ఢీకొని మహిళ దుర్మరణం

పద్మ (పాత చిత్రం)

పెరవలి: రోడ్డు పక్క నుంచి వెళుతున్న మహిళను ట్రాక్టర్ ఢీకొట్టడంతో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటన పెరవలి మండలం తీపర్రులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తీపర్రుకు చెందిన వాటాల పద్మ(39) స్థానికంగా ఉన్న ప్రైవేటు ఫ్యాక్టరీలో పని చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ఫ్యాక్టరీ వద్ద రోడ్డు పక్క నుంచి నడిచి వెళుతుండగా అదేవైపుగా వస్తున్న ట్రాక్టర్ ఆమెను ఢీకొని కాళ్ల పైనుంచి వెళ్లిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను అంబులెన్స్‌లో తణుకులోని ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు భర్త లక్ష్మణరావు, కుమార్తెలు శ్రీదేవి, హిమబిందు ఉన్నారు. లక్ష్మణరావు తాపీపనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆమె ఫ్యాక్టరీలో పని చేస్తూ చేదోడువాదోడుగా ఉంటోంది. కుమార్తెలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. ఎస్సై అలెగ్జాండర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా | ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి-533102. ఫోన్: 0883-2490509, Email: sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

APPENDIX-IV-A (రూల్ 6(2) & 8(6) చూడవలెను)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల